సర్కారు బడుల్లో ఆన్‌లైన్‌లో హాజరు ప్రారంభం



కేపీహెచ్‌బీ భువనవిజయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫోన్లో హాజరు వేస్తున్న ఉపాధ్యాయులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో ఆగస్టు 1వ తేదీన ఎఫ్ఆర్ఎస్ నమోదు ప్రక్రియ ప్రారంభమయింది. కేపీహెచ్‌బీ, కైత్లాపూర్, వివేక్‌నగర్, మూసాపేట్ జనతానగర్ పాఠశాలల్లో శుక్రవారం డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా హాజరు వేశారు. ఆన్‌లైన్ హాజరు ఉండటంతో ఉపాధ్యాయులు అంతా తొలిరోజు ఆయా పాఠశాలల ప్రాంగణాల్లోకి ఉదయం 9 గంటల లోపు వచ్చి ముఖ గుర్తింపు హాజరు వేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తారని, బాధ్యతగా ఉంటారని ప్రభుత్వం భావిస్తోంది.

‘సీఎం సహాయనిధి’ని వినియోగించుకోవాలి


సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన అనంతరం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి లభిస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వైద్యచికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకున్న శేరిలింగంపల్లికి చెందిన 51మందికి మంజూరైన రూ.30,67,000 లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుక్రవారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆస్పత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రకాంత్‌రావు, పోతుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

దోమలతో జాగ్రత్త : కార్పొరేటర్ నార్నె


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దోమల నివారణ వాటి వల్ల వచ్చే వ్యాధులపై ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలం వాటర్ నిల్వ ఉండటం వల్ల దోమలు గుడ్లుపెట్టి పిల్లలను ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. ఇలాంటివి రాకుండా ఇల్లు ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సాయికుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ లెఫ్ట్‌లో అడుగడుగునా సమస్యలే?


టవర్‌ను తొలగించిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : జేఎన్‌టీయూ ఫ్రీ లెఫ్ట్‌పై అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హైటెక్‌సిటీ నుంచి జేఎన్‌టీయూ మీదుగా మియాపూర్‌వైపు వెళ్లే వాహనదారులకు అమల్లోకి తెచ్చిన ఫ్రీ లెఫ్ట్‌లో రోజుకో సమస్య తలెత్తుతోంది. శాఖల మధ్య సమన్వయం లేక హడావుడిగా లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డు వేశారు. ఆ తర్వాత దాన్ని కేబుల్స్ తీసేందుకు తవ్వేశారు. నాలుగు రోజుల క్రితం 33కేవీ విద్యుత్ టవర్‌ను తొలగించారు. ఇప్పుడక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. రెండు నెలల క్రితం ప్రారంభించిన ఫ్రీ లెఫ్ట్ విధానంలో అడుగడుగునా సమస్యలు తలెత్తుతున్నా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. టీజీఎస్‌పీడీసీఎల్ లైన్స్ విభాగం, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. తాజాగా టవర్ తొలగింపు, కేబుల్స్ తీసేసిన ప్రాంతంలో సీసీ వేసి అందుబాటులోకి తేవాల్సి ఉన్నా ఆ దిశగా పనులు ప్రారంభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

భరత్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తల్లి పాల ప్రాముఖ్యత, వాటిని తీసుకోవడం వల్ల శిశువుకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, కాలనీ మహిళలు పాల్గొన్నారు. **- (ఆంధ్రజ్యోతి- కూకట్‌పల్లి)**

మహాధర్నాను విజయవంతం చేయాలి

- బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి కాంతారావు


సమావేశంలో పాల్గొన్న కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 2 న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. శుక్రవారం ఆయన కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంతారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు సూర్యప్రకాశ్‌రావు, ఓబీసీ మోర్చా శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సతీష్, వినోద్, ప్రేమ్‌కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేస్తాం


ఛత్రపతి శివాజీనగర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ పరిధిలోని ఛత్రపతి శివాజీనగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీరోడ్లకు సంబంధించిన పెండింగ్ వర్క్‌లను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఆ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాదయాత్ర చేసి సమస్యలు పరిశీలించామని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రజలు ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అధ్యక్షుడు అంజయ్యయాదవ్, సెక్రటరీ రమేష్, ఆంజనేయులు, కోటేశ్వరరావు, రాజ్యలక్ష్మీ, సౌందర్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 39, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 75, క్యారెట్ 35, గోబి పువ్వు 20, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడి కాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకర కాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

టెన్నిస్ విజేత..లక్ష్మి


ట్రోఫీతో లక్ష్మి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏఐటీఏ జాతీయ టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి లక్ష్మి శ్రీ విజేతగా నిలిచింది. శుక్రవారం యాష్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఫైనల్‌లో లక్ష్మి శ్రీ 6-1, 2-6, 4-1 (రిటైర్డ్)తో జోయెల్ నికోల్ (తమిళనాడు)పై గెలిచి టైటిల్ సాధించింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో లక్ష్మి శ్రీ 6-1, 6-3తో మనోజ్ఞ (తెలంగాణ)ను ఓడించి ఫైనల్‌లో ప్రవేశించింది.

ఆలయాల్లో ‘శ్రావణ’ సందడి


కూకట్‌పల్లిలోని దుర్గామాత ఆలయంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు


ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

కూకట్‌పల్లి, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం 2వ శుక్రవారం కావడంతో ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే ఆలయాలకు మహిళలు పోటెత్తారు. కూకట్‌పల్లిలోని దుర్గామాత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం అతి పవిత్రమైనందున వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు చేసేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు.

బోరబండ ఎంఎంటీఎస్‌లో రైళ్ల రాకపోకలు

అల్లాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైద్రాబాద్, ఫలక్‌నుమ(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కల్గిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి.

- cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది.
- అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు అవటం, సమయ సూచికలో మార్పుల కొరకు స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపునకు:

- ఉదయం 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
- మధ్యాహ్నం 12:01&&
- సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++
- రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++
- అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ వైపునకు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట): ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&& హైదరాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీ-కా-పుల్) ఉదయం 07:20, 08:15, 10:05, సాయంత్రం 16:20++&&, 17:30, 19:10



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

'సీఎం సహాయనిధి'ని వినియోగించుకోవాలి

హైదర్‌నగర్, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి లభిస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వైద్యచికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకున్న శేరిలింగంపల్లికి చెందిన 51 మందికి మంజూరైన రూ.30,67,000 లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుక్రవారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రకాంత్‌రావు, పోతుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



మృతుడు నాగరాజు (ఫైల్)

మియాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మియాపూర్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురంకు చెందిన ధోని పాటి నాగరాజు (35), నిజాంపేట్ రాజునగర్ కాలనీలో నివసిస్తూ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం విధి నిర్వహణలో భాగంగా నాగరాజు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. కాగా గోపాల్ రావు నగర్ కాలనీలో ప్రధాన రహదారిపై ఒక పాఠశాల బస్సు డ్రైవర్ అతివేగంగా వచ్చి వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో నాగరాజు తలకు తీవ్ర గాయాలుకాగా వెంటనే స్థానికులు దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి చనిపోయాడని తెలిపారు. తన భర్త మృతికి కారణమైన డ్రైవర్ పై చర్య లు తీసుకోవాలని నాగరాజు భార్య మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తిచేస్తాం: కార్పొరేటర్



ఛత్రపతి శివాజీనగర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ పరిధిలోని ఛత్రపతి శివాజీనగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీరోడ్లకు సంబంధించిన పెండింగ్ వర్క్‌లను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఆ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాదయాత్ర చేసి సమస్యలు పరిశీలించామని, సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, కాలనీ అధ్యక్షుడు అంజయ్యయాదవ్, సెక్రటరీ రమేష్, రాజ్యలక్ష్మీ, సౌందర్య, అరుణ పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్కు వద్ద బీజేపీ ధర్నా

గచ్చిబౌలి, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీ వర్గాలను మోసం చేసిందని, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్కు వద్ద జరిగే కార్యక్రమంలో శేరిలింగంపల్లి నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లనున్నట్లు తెలిపారు. ఉదయం మసీద్‌బండ నుంచి పెద్దఎత్తున ర్యాలీగా తరలివెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

ఆలయాల్లో శ్రావణ మాసం పూజలు

చందానగర్, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో అష్టలక్ష్మీ అమ్మవారికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేశారు. చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో లక్ష్మీగణపతి స్వామికి ఆలయంలోని భ్రమరాంభ దేవికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, లక్ష కుంకుమార్చన చేశారు. సిద్ధి, బుద్ధి సమేతంగా స్వామికి ఆగమన శాస్త్ర యుక్తంగా కల్యాణం చేశారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

- శివాజీనగర్ వీకర్ సెక్షన్ కాలనీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మైసమ్మ అమ్మవారిని పంచామృతాభిషేకం, అర్చనలు, హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.
- పీజేఆర్ ఎన్‌క్లేవ్ జగద్రక్షక శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప ఆలయ ప్రాంగణంలోని మాలికపురోత్తమాతకు విశేష పూజలు చేశారు. అనంతరం కుంకుమార్చనచేసి లలిత సహస్రనామార్చన చేశారు.
- హుడాకాలనీ కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో విశేష పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు అనంతరం హోమం, కుంకుమార్చన చేశారు.
- చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని భవానీ దేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషేకం,అర్చనలు, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



పుష్పాలంకరణలో దర్శనం ఇచ్చిన శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి స్వామి



పుష్పాలంకరణలో శివాజీనగర్ వీకర్ సెక్షన్ కట్టమైసమ్మ అమ్మవారు

అమ్మవారికి అలంకరణలు



గాజులతో అలంకరణ

గచ్చిబౌలి, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం రెండోశుక్రవారం తారానగర్‌లోని తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో ఘనంగా శ్రావణమాస వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆరువేల డజన్ల రకరకాల గాజులతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

రామాలయంలో..

భెల్‌కాలనీ,ఆగస్టు 1(ఆంధ్ర జ్యోతి): శ్రావణ మాసం సందర్భంగా భెల్ ఎంఐజీకాలనీలో గల రామాలయంలో విశేష పూజలు జరిగాయి. దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో అష్టలక్ష్మీ రూపాలతో ఏర్పాటు చేసిన కలశాలకు పట్టు వస్త్రాలతో అలంకరించి దేవాలయ ప్రధానార్చకులు కలశపూజలను నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో...

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల వేంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో గల పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, శ్రీ జ్ఞానసరస్వతీ అమ్మవారి ఉపాలయాల్లో పూజలు నిర్వహించారు.

వైభవంగా అభిషేకాలు

శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో నృసింహస్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామి అంతరాలయంలో 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు,ఫల రసాలతో అభిషేకం నిర్వహించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పారిశుధ్య పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



చిరంజీవి నగర్‌లో పాదయాత్ర చేసి పారిశుధ్య పనులు పరిశీలించిన పట్టణ విభాగం ఏసీపీ నాగిరెడ్డి, కార్పొరేటర్ ఉప్పల శ్రీకాంత్

మియాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ కోరారు. పారిశుధ్య చర్యల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డిప్యూటీ కమిషనర్, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని చిరంజీవి నగర్, అమన్ కాలనీ, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని, వర్షపునీరు ఇంటి పరిసరాల్లో నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ చిరంజీవి నగర్, అమన్ కాలనీ ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డీఈ దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజీ ఏఈ చిన్న రమావత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దోమలతో జాగ్రత్త : కార్పొరేటర్ నార్నె



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు1(ఆంధ్ర జ్యోతి): హైదర్‌నగర్ నిజాంపేట రోడ్డు లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం దోమల నివారణ వాటి వల్ల వచ్చే వ్యాధులపై ఎంటమాలజీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలం వాటర్ నిల్వ ఉండటం వల్ల దోమలు గుడ్లుపెట్టి పిల్లలను ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సాయికుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మాకు కేటాయించిన స్థలం దక్కించుకుంటాం'

రాయదుర్గం, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లిలోని సర్వేనెంబర్ 36,37లో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు కేటాయించిన స్థలాన్ని దక్కించుకునేందుకు తాము పోరాటం చేస్తామని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీష్ అన్నారు. శుక్రవారం భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో ఏపీ హౌసింగ్ సొసైటీ పేరుతో భూమిని కేటాయించి ప్రభుత్వం మారిన తర్వాత ఆ స్థలాన్ని వెనుకకు తీసుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యోగులే ఈ సొసైటీలో ఉండటంతో తిరిగి ఆ స్థలాన్ని తమకు కేటాయించమని కోరామన్నారు. సుమారు 30 ఏళ్లుగా ఉద్యోగులు తమ ఇంటి స్థలాల కోసం పోరాడుతున్నారని మారం జగదీష్ తెలిపారు.

కబ్జాల బారి నుంచి పార్కును కాపాడండి



అధ్వానంగా మారిన గచ్చిబౌలి హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కు

గచ్చిబౌలి, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ గచ్చిబౌలి హౌసింగ్‌బోర్డు కాలనీ పార్కును కబ్జాదారులు ఆక్రమిస్తున్నారు. ఇళ్లమధ్యలో ఉండటం వల్ల పరిసర ప్రాంత ప్రజలు మరోవైపు చెత్తడంపింగ్ యార్డును తయారు చేశారు. హౌసింగ్‌బోర్డు ఏర్పాటులో పార్కు స్థలంగా పేర్కొంటూ రెండువేల గజాల స్థలాన్ని కేటాయించి, ఈ స్థలాన్ని అభివృద్ధి చేయ డం మరచిపోయారు. దీంతో కబ్జాదారుల కళ్లన్నీ కక క కతమీతతవదీని పైనే పడ్డాయి. జీహెచ్ఎంసీ, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ పార్కు విషయంలో పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఓవైపు కాలనీ మరోవైపు ఐటీ పరిశ్రమలు ఉన్నా పార్కును అభివృద్ధి చేయడం లేదు. ఇప్పటికైనా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


శిథిలమైన రోడ్డు (ఫైల్)


మరమ్మతులు చేసిన దృశ్యం

రోడ్డుకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్ నుంచి పద్మానగర్ ఫేజ్-1కు వెళ్లే రోడ్డు వేసిన కొన్నాళ్లకే శిథిలమైంది. ఈ విషయంపై 'నాణ్యతలేని అభివృద్ధి పనులు' అనే శీర్షికన జూలై 25వ తేదీన 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన అధికారులు గుంతలమయంగా మారిని రోడ్డుకు మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పైప్‌లైన్లలో వ్యర్థాల తొలగింపు


డ్రైనేజీ పైప్‌లైన్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 రింగు రోడ్డుకు ఇరువైపులా నిత్యం భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు లీకవుతుండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 1వ తేదీన 'డ్రైనేజీ లీకేజీలకు అడ్డుకట్టేది?' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రతేక కథనాన్ని ప్రచురించింది. దీనికి అధికారులు స్పందించారు. శుక్రవారం పైప్‌లైన్ల పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమస్యను పరిష్క రించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా ఉండగా, మరమ్మతులు చేసిన కొన్ని రోజులకే సమస్య పునరావృతమౌతోందని, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి: సీపీఐ

నిజాంపేట , ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, బ్లాక్ నెంబర్లు 21,22 వెనుక ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా రెండు విల్లాలను నిర్మిస్తున్నారని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆరోపించారు. సర్వే నంబరు 233/15లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతూ బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి: బీజేపీ

దుండిగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్‌లో 42 శాతం బీసీలకే చెందాలి, బీసీ జాబితాలో ఉన్న 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ తమ పార్టీ ఈ ధర్నా చేస్తోందన్నారు.

శ్రీనివాస్‌నగర్‌లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం


గోదావరి రెసిడెన్సీ సమీపంలో పేరుకుపోయిన చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయాయని, వర్షం నీరు అందులో నిలిచిపోవడంతో చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు చెప్తున్నారు. చెత్త, మురుగు నీటి వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు డెంగీ, మలేరియా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సిబ్బంది, అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు పారిశుధ్య వ్యవస్థను మెరుగుపర్చాలని శ్రీనివాస్‌నగర్ వాసులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ప్రగతినగర్ రోడ్లు

అడుగడుగునా గుంతలు ● వర్షాలకు రహదారులన్నీ బురదమయం

సమస్యను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు



నిజాంపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ ప్రగతినగర్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మెయిన్ రోడ్డు, ఇన్‌కాయస్ చౌరస్తా రోడ్డు, ప్రగతినగర్ 100 ఫీట్ల రోడ్డు, కాకతీయహిల్స్ రోడ్డు.. ఇలా ప్రతీ రోడ్డు గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారాయి. వీటికి తోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలు రోడ్ల పక్కన నీరు నిలవడం, దాని మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండ టంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయి.

పంచాయతీగా ఉన్నప్పుడే మెరుగు..

ప్రగతినగర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో రోడ్లు, డ్రైనేజీ వంటి ఎలాంటి సమస్య వచ్చినా పంచాయతీ పాలక వర్గం వెంటనే పరిష్కరించేది. ఎప్పుడైతే మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిందో అప్పటి నుంచి ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి నోచుకోక అలాగే మిగిలిపోతోంది. కార్పొరేషన్ అధికారులు ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలమవుతున్నారు. ఐదేళ్ల మున్సిపల్ పరిపాలనా కాలంలో ఐదుగురు కమిషనర్లు వచ్చి పోయారు. వీరిలో ఐఏఎస్ అధికారి గోపి మాత్రమే కార్పొరేషన్ అభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపే వారిని, ఆ తర్వాత కమిషనర్లు వస్తున్నారు... వెళ్తున్నారు తప్ప, కార్పొరేషన్‌పై పూర్తి స్థాయిలో పట్టు సాధించకలేకపోతున్నారు. ఎవరైనా పట్టు సాధించాలనుకున్నా...మొన్నటి వరకు ఉన్న మేయర్ పాలనలో సాధ్యపడలేదు.

ప్రస్తుతం ఉన్న కమిషనర్ కూడా పూర్తి స్థాయిలో నిజాంపేట కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా కమిషనర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్పొరేషన్ వాసులు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

● ఉప కమిషనర్ నర్సింహ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మన ఆరోగ్యాన్ని మనం పరిరక్షించుకోవాలంటే మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ బి.నర్సింహ అన్నారు. కూకట్‌పల్లి జోనల్ సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, కుత్బులాపూర్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఉమారాణి ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డినగర్ డివిజన్‌లోని బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్లో విద్యార్థులకు దోమలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ నర్సింహ మాట్లాడుతూ, ఇంట్లో పాడైపోయిన వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, ఇంట్లోని నీటి ట్యాంక్‌లను 3,4 రోజులకు ఒక సారి శుభ్రపర్చుకోవాలి. విద్యార్థి దశ నుంచే దోమలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు దోమల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వినోద్ జాదవ్, సూపర్‌వైజర్ రజాక్, విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పేట్‌బషీ రాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి ఏజీ కాలనీలో గల ఓ ఖాళీ ప్లాటులో దాదాపు 40 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహం పడి ఉండగా, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దాదాపు వారం రోజుల క్రితం అతను చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. గుండ్రని మొహం, గ్రీన్‌కలర్ షర్టు,కాఫీ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుని వివరాలు తెలిసిన వారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని లేదా.. 9490617229కు ఫోన్‌చేయాలని కోరారు. కేసు దర్యాప్తులో ఉంది.


వెంకటేష్‌గౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

'ప్రజానాయకుడు కూన వెంకటేష్‌గౌడ్'

గాజులరామారం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేసి,వారి హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రజానాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కూన వెంకటేష్‌గౌడ్ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారంలోని కేవీఎస్ కన్వెన్షన్‌లో వెంకటేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని వివేకానంద్,శ్రీశైలంగౌడ్ వేర్వేరుగా ఆవిష్కరించి, పేదల కోసం ఆయన చేసి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు డివిజన్‌నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నీరు వృథాగా పోతున్నా పట్టించుకోరా?


వాల్వ్ నుంచి వృథాగా పోతున్న తాగు నీరు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తాగునీరు సరఫరా అవుతున్నంత సేపు రోడ్డు పాలవుతోంది. నల్లాలకు నీటిని విడిచిన ప్రతిసారీ ఇలాగే వృథాగా పోతోంది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని భజరంగ హి ల్స్ హనుమాన్ ఆలయం నుంచి సుచిత్ర చౌరస్తాకు వెళ్లే నాగదేవత ఆలయ సమీపంలో 20 రోజులుగా తాగునీరు వరదలా ప్రవ హిస్తోంది. రాఘవేంద్ర కాలనీ కమాన్ సమీ పంలో వాల్వ్ నుంచి నీరు వృథాగా పోతోంది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని స్థానికులు అంటున్నారు. డివిజన్‌లోని కొన్ని కాలనీలకు రోజు విడిచి రోజు వచ్చే తాగునీరు సరిగా సరఫరా కావడం లేదని, కొందరు లైన్‌మెన్ల చేతివాటమే ఇందుకు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వృథాగా పోతున్న తాగు నీటిని అరికట్టాలని, నీటిని విడుదల చేసే లైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం



శ్రావణ శుక్రవారం సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్ శ్రీనల్లపోచమ్మ తల్లి ఆలయం వద్ద కన్నమ్మ గోవింద స్వాములు అన్నదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు జెల్లా రాఘవులు, రాజేందర్, ఎల్లయ్య, రవి, సాయిగౌడ్, లక్ష్మీనాథ్ , శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

-(పేట్‌బషీరాబాద్,ఆంధ్రజ్యోతి)